విశాలాంధ్ర విజయనగరం

ఆదివారం 15, డిసెంబర్ 2024

పాలవలస చానల్ ఛైర్మన్‌గా రౌతు శ్రీను ఏకగ్రీవం

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలోని పాలవలస చానల్‌కు జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అల్లాడిపాలెంలో జరిగిన ఈఎన్నికలలో లంకలపల్లి పాలెంకు చెందిన, జనసేన నేత రౌతు శ్రీను(ఉపేంద్ర) ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ముందుగా చానల్‌కు సంభందించి ప్రాదేశిక సభ్యుల ఎన్నికలను నిర్వహించారు. అంతా ఏకగ్రీవం కావడంతో వెంటనే నిభందనల మేరకు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలను నిర్వహించారు. అందరూ ఏకగ్రీవంగా రౌతు శ్రీనును సూచించడంతో ఎన్నికల అధికారులు అతనిని ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఎన్నిక ధృవపత్రాన్ని అందజేసారు. రైతుల సంక్షేమానికి నామవంతు కృషి చేస్తానని రౌతు శ్రీను తెలిపారు. అతనిని స్థానిక పెద్దలు అభినందించారు.

ధాన్యం మిల్లులను తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలంలో జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ రైస్ మిల్లులను శనివారం తనిఖీ చేశారు. రికార్డులనుపరిశీలించారు ధాన్యం సక్రమంగా తూకం వేయాలని మరియు అన్ లోడింగ్ పై ఆరా తీసి పలు సూచనలు చేశారు జాయింట్ కలెక్టర్ మండలంలో ముందుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కనకదుర్గ రైస్ మిల్లును తనిఖీ చేశారు తూకము విషయములో ఆ మిల్లు పై వచ్చిన అనేక ఆరోపణలను ప్రశ్నించారు మరియు అన్లోడింగ్ పై ఆరాధిసి నిబంధనలను అతిక్రమిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు.తరువాత మురపాక రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు విధానాన్ని మరియు రికార్డులను కూడా పరిశీలించారు రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యము సేకరణను వేగవంతం చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ మీనా కుమారి మండల తహసీల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి డీటీ మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. .

జాతీయ లోక్ ఆదాలత్ లో 714 కేసులు పరిష్కారం

సత్వర న్యాయానికి కక్షిదారులు రాజీమార్గంలో కేసులను జాతీయ లోక్‌ఆదాలత్ లో పరిష్కారం చేసుకోండి

మండల న్యాయ సేవాసంస్థ ఛైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి: వివిధ కోర్టు లో పెండింగ్లో ఉన్న కేసులను సత్వర న్యాయానికి కక్షిదారులు జాతీయ లోక్ ఆదాలత్ లో కేసులను ఇరు వర్గాలు రాజీమార్గంలో పరిష్కారం చేసుకుంటే విలువైన సమయముతో పాటు డబ్బు ఆదా అవుతుందని మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో సత్వర న్యాయానికి జాతీయ లోక్ అదాలత్ ను రెండు బెంచీల ద్వారా నిర్వహించారు. మొదట బెంచిలో మండల న్యాయ సేవా

సంస్థ ఛైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ, మండల న్యాయ సేవా సంస్థ ప్యానల్ న్యాయవాది లక్ష్మీ దీపావళి ఒక బెంచిగాను ఏర్పడి పలు కేసులను రాజీమార్గంలో పరిష్కారం చేశారు. రెండో బెంచీలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పార్వతీపురం కోర్టు జే సౌమ్య జోష్ఫాని, న్యాయవాది పోతుల మురళీకృష్ణ కేసులను పరిష్కారం చేశారు. సివిల్ కేసులు ప్రోనోటు, ఐదు కేసులు, సివిల్ కేసులో టైటిల్ మూడు కేసులు, పిలుపు దావా ఒకటి, చెక్ బౌన్స్ కేసులో 4 ,మనోవర్తి కేసు ఒకటి, ఐపీసీ క్యాలెండర్ కేసులు 36, ఎక్సైజ్ కేసులు 67, ఎఫ్ టి సి కేసులు 598 కేసులు పరిష్కరం చేసినట్లు సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవాసంస్థ ఛైర్మన్ ఎస్ ఆర్ నర్సరీ తెలిపారు. పెద్ద ఎత్తున కేసులు రాజమార్గంలో పరిష్కారానికి కృషిచేసిన పోలీస్ న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి మోహన్ మురళి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

5 సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా..

విశాలాంధ్ర-వేపాడ : మండలంలో శనివారం జరిగిన సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఐదు నీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడినట్లు ఇరిగేషన్ ఎఇ హేమంత్ కుమార్ తెలిపారు.మండలంలో 26 నీటి సంఘాలకు గాను 20 సాగునీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం కాగా వల్లంపూడి గ్రామానికి చెందిన మూడు సంఘాలు, కొండగంగుబూడి ఒక సంఘం నల్లబిల్లి ఒక సంఘం ఎన్నికల వాయిదా వాయిదా పడ్డాయి. వల్లంపూడి గ్రామానికి చెందిన కృష్ణంరాజు చెరువు, దబ్బరాజు చెరువు, శంభు చెరువులకు నిర్వహించిన ఎన్నికలకు ఈ ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థులు నీటి తీరువా బకాయిలు,సాక్షి సంతకాలు,వన్ బి లేనందున ఎన్నికల అధికారులు డిప్యూటీ తాహసిల్దారు సన్యాసి నాయుడు బాలభాస్కరరావు,ఈ మూడు సాగునీటి సంఘాల పోటీ అభ్యర్థుల దరఖాస్తులను తిరస్క రించారు. దీంతో ఇక్కడ ఈ మూడు సాగునీటి సంఘాలకు ఎన్నిక వాయిదా పడింది. కొండగంగూబూడి చెందిన విజయరామ్ సాగర్ నీటి సంఘానికి సంబంధించి ఒక్క ఓటు కోసం జరిగిన వివాదం వలన ఎన్నికల రద్దు చేసినట్టు తెలుస్తుంది.ఇది ఇలా ఉంటే నల్లబెల్లి గ్రామంలో జరిగిన నీటి సంఘాలు ఎన్నికలు ఇరువర్గాల వివాదాలు వలన ఎన్నికలు వాయిదా వేశారు.ఏది ఏమైనా ఈ నీటి సంఘాలు ఎన్నికలలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఇంధనం పొదుపు చేద్దాం...

- భావితరాలకు వెలుగునిద్దాం

- ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు

ప్రారంభమైన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు వెలుగునిద్దామని, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణ రావు పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు శనివారం నుంచీ ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా తొలిరోజు కలెక్టరేట్ నుంచి ఆర్ అండ్‌బి జంక్షన్, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా బాలాజీ జంక్షన్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ వద్ద ఎస్ఈ లక్ష్మణరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. రోజురోజుకూ దేశంలో విద్యుత్‌వినియోగం పెరిగిపోతోందని, దీనిని తగ్గించే ఉద్దేశ్యంతో సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహెూద్యమంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సౌరశక్తి వినియోగం

ఇటీవల కాలంలో బాగా పెరుగుతోందని తెలిపారు. ఇంధన పొదుపు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతీ ఏటా డిసెంబరు 14 నుంచి 20 వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరునిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. వారోత్సవాల్లో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఏపిఈపిడిసి ఎల్ డిఈలు పి.త్రినాధరావు, జి.సురేష్‌బాబు, పి.మురళీకృష్ణ, డివైఈఈ కిరణ్‌కుమార్, ఏఈలు, ఇతర సిబ్బంది, వినియోగదారుల సంఘం ప్రతినిధులు చదలవాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొడపత్రికలను విడుదల చేసారు.

జెమ చానల్ అధ్యక్షునిగా కాళ్ళ అప్పలరాజు ఎన్నిక

చింతాడలో వివాదం జరుగుతున్న దృశ్యం

చింతాడ, కలగాడలో ఎన్నికలు రసాభసా

విశాలాంధ్ర-జామి: మండలంలో ప్రధాన నీటి సంఘంగా ఉన్న జామి అన్నం రాజుపేట చానల్ నీటిసంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నీటిసంఘం పరిధిలో మొత్తం 6 టిసిలకు గాను జామిమండలంలోని జామి, రామయ్య పాలెం, భీమసింగి, అన్నంరాజుపేట, జగ్గయ్యపేట ప్రాంతాలనుంచి ఓటర్లుగా

ఎఆర్‌పేటలో ఎన్నికైన నీటి సంఘం సభ్యులు

ఉన్న రైతులు ఎన్నికలలో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. టిసిల ఎన్నికల అనంతరం అధ్యక్షునిగా కాళ్ళ అప్పలరాజును, ఉపాధ్యక్షునిగా భీమసింగికి చెందిన సారిక గౌరినాయుడును ఎన్నుకున్నారు. గ్రామ పెద్దలు వైసీపీనుంచి సూరిబాబు, ఎన్నింటి శేషులు, టీడీపీనుంచి ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీనులు ఎన్నికలను పర్యవేక్షించారు. జాగరంలో జాగరం-ఆలుగుబిల్లిల చానల్ అధ్యక్షునిగా లగుడు ఎర్రినాయుడు ఎన్నికయ్యారు. జామి వల్లపుకాలువ నీటి సంఘం ఛైర్మన్‌గా కశిరెడ్డి సత్యనారాయణను ఎన్నుకున్నారు.

చింతాడ, కలగాడలలో ఉద్రిక్త పరిస్థితిలు..

చింతాడలో ఎస్‌కోట తలారి ఆనకట్టకు నీటి సంఘం ఎన్నికలను నిర్వహించగా ఓటుహక్కు ఉన్న దాదాపు 300మంది వరకు స్థానిక పోలింగ్ స్టేషన్‌కు తరలి వచ్చారు. అయితే ఎన్నికల అధికారిగా ఉన్న సంతోష్ మాత్రం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగితేనే తాను ఎన్నిక నిర్వహిస్తానని పట్టుబట్టారు. దీంతో వైసీపీకి చెందిన వారు మీకునచ్చిన విధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కానీ ఎన్నికలను నిర్వహించలేనని అధికారులు బైటకు వెళ్ళిపోయారు. దీంతో ఉద్రిక్త పరిస్థితిలు నెలకొన్నాయి. ఈవిషయం తెలుసుకున్న ఎస్ఐ వీరజనార్ధన్ తన సిబ్బందితో అక్కడి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ఎన్నికల అధికారికి, రైతు లకు మధ్య తోపులాట జరిగింది. కలగాడలో తెలుగుదేశంలోని రెండు వర్గాలు మరోసారి భగ్గుమన్నాయనే చెప్పాలి. సాంబయ్యపాలెం చెరువుకు జరిగిన ఎన్నికలలో వైసీపీ వర్గానికి చెందిన వారికి గొంప కృష్ణ వర్గానికి చెందిన టీడీపీ నేత రామకృష్ణ మద్దతు పలకడంతో కోళ్ళ వర్గానికి చెందిన టీడీపీ నేతలు మండి పడ్డారు. మొత్తం 6టిసిలకు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు ఎన్నికలు నిర్వహిం చగా ఆదినుంచి వివాదం నెలకొంది. ఓవార్డు మెంబర్‌ను టిసిగా నామినేషన్ వేసేందుకు ప్రయత్నించగా రాయవరపు శ్రీను వర్గాం అడ్డుకుంది. అనంతరం ఈవివాదం కాస్తా తోపులాటకు దారి తీసింది. దీంతో ఎన్నికల సిబ్బంది అక్కడనుంచి ఎన్నికలు నిర్వహించలేమని చెబుతూ పలాయనం చిత్తగించారు. దీంతో ఎన్నికలు వాయిదా పడ్డాయా.. లేదా అనేది తేలకుండా పోయింది. మండల కేంద్రమైన జామిలోని కొత్త చెరువుకు జరగాల్సిన ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసిన సమయంలో టీడీపీకి చెందిన నేతలు తమకు 5 టిసిలని చెప్పి ఓటర్ల జాబితాలు ఇచ్చారని, 6 టిసిలకు ఎలా ఎన్నికలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఎన్నికల అధికారి సత్యనారాయణ మూర్తికి ఫిర్యాదు చేసారు. జాబితాతో మాకు సంభందం లేదని, నిభందనల మేరకు ఎన్నిక నిర్వహించాలని వైసీపీకి చెందిన ఉపసర్పంచ్ అల్లు పద్మ పట్టుబట్టారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. చివరకు ఓటరు జాబితాలను సక్రమంగా అందజేయలేదని ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు.

మామిడి పంటకు బీమా సౌకర్యం

డిసెంబర్ 15 ఆఖరి తేదీ

విశాలాంధ్ర-మెరకముడిదాం: ఎన్డీఏ ప్రభుత్వం వారు మామిడి రైతులకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా వారిచే ప్రభుత్వం 2024-25 సంవత్సరం గాను మామిడి పంటకు వాతావరణ ఆధారిత బీమా సౌకర్యము కల్పించింది. అకాల/అధిక వర్షపాతం చీడ పీడ వలన ఉష్ణోగ్రతల వ్యత్యాశాల వలన అధిక గాలులవలన, నష్టపోయిన రైతులకు మామిడి పంటకు బీమా సౌకర్యము ప్రభుత్వము కల్పించింది. ఈ సౌకర్యం పొందుటకు గాను రైతులు ఎకరాకు 2వేలు చొప్పున మీసేవలో (కామన్ సర్వీస్ సెంటర్లో) చెల్లించుకొన వచ్చును. లేదా రైతు సేవాకేంద్రంల ద్వారా మామిడి పంట ఇన్సూరెన్స్ చేసుకొన వచ్చును. రైతులకు ఉండవలసిన ధ్రువ పత్రాలు, వన్ బి,ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, నకళ్ళను, వ్యవసాయ ఉద్యానవన సహాయుల వారికి సమర్పించిన విదప పంట సాగు ధ్రువీకరణ పత్రం జారీ చేయబడును. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని హార్టికల్చర్ హెచ్ ఓ చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలియపరిచారు.

జాతీయ లోక్ అదాలత్ లో 295 కేసులు పరిష్కారం



విశాలాంధ్ర-రాజాం : రాజాం కోర్టులో రాజాం మండల న్యాయ సేవాసంస్థ అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ అధ్యక్ష తన జాతీయ లోక్ అదాలత్ నిర్విహించారు. జాతీయ లోక్ అదాలత్ లో బెంచ్ నెంబర్ 1. సీనియర్ సివిల్ జడ్జ్ శారదాంబ, బెంచ్ నెంబర్ 2. జూనియర్ సివిల్ జడ్జ్ పిఎస్విబి. కృష్ణసాయి తేజ అధ్యక్షతన 2 బెంచ్లు ఏర్పాటు చేశారు. మొత్తం 295 కేసులు పరిష్కరించారు. మొదటి బెంచ్ లో 20 కేసులను పరిష్కరించారు. రెండవ బెంచ్‌లో 275 కేసులను పరిష్కరించారు. రూ.42,00,499/- పరిష్కరించబడిన మొత్తం అమౌంట్. మొత్తం కేసులలో సివిల్ కేసులు-11, క్రిమినల్ కేసులు -165, చెక్ బౌన్స్ కేసులు-09, సారా కేసులు-110 ఉన్నాయి. ఈ అదాల త్‌లో బెంచ్‌లలో న్యాయవాద సభ్యులుగా 1) ఏ.సత్యనారాయణ, 2) సి.హెచ్. శంకరరావు ఉన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజాం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.రామినాయుడు, సీనియర్ న్యాయ వాది రెడ్డి రామమూర్తి,జె.అప్పలనాయుడు, వై.ఎస్. శ్రీనివాస్, బి.దామోదర రావు, ఇతర, రాజాం, సంతకవిటి,రేగిడి ఆమదాలవలస పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చదరంగం విజేత గుకేష్ కు అభినందనలు : దామోదర్

విశాలాంధ్ర-బొబ్బిలి: అంతర్జాతీయ చదరంగం విజేత దొమ్మరాజు గుకేష్ కు నా హృదయ పూర్వక అభినందనలు అని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ ఈ డిసెంబరు నెలలో పద్దెనిమిది రోజులుగా సింగపూర్ లో జరిగిన అంతర్జాతీయ చదరంగం క్రీడా పోటీలలో మన భారత దేశానికి చెందిన 18 సంవత్సరాల నవ యువకుడు తన పది సంవత్సరాల కలను సాకారం చేసుకుని ప్రపంచ విజేతగా చదరంగంలో నిలవటం నిజంగా మన దేశానికే గర్వ కారణం. పద్నాలుగు రౌండ్లలో జరిగిన ఉత్కంట పోటీలలో మన తెలుగు తేజం విజయం సాధించి చదరంగంలో మన దేశం పేరును ప్రపంచం అంతా చెప్పుకునేట్టుగా చేసాడు. యువత ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని వారు ఎన్నుకున్న రంగాలలో విజేతలుగా నిలవాలి అన్నారు. మనకి క్రీడలు అంటే క్రికెట్ తప్పా ఇంకేమీ కనబడవు. ఈ చదరంగం అనేది మన భారత దేశంలోనే పుట్టిన గొప్ప క్రీడ. పూర్వ కాలంలో రాజులు ఈ క్రీడను ఎక్కువగా ఆడేవారు. ఈ క్రీడ వలన పిల్లలలో ఏకాగ్రత, ఆలోచనా శక్తి పెరిగి మెదడు చురుకుగా పని చేస్తుంది. అలాగే మిగతా క్రీడలలా కాకుండా ఎంతో హుందాగా, నిశ్శబ్దంగా ఆడే ఆట. నేడు మనం మన పిల్లలకి మొబైల్ ఫోన్లు అలవాటు చేసి వారి ఆలోచనా శక్తిని పనికి రాకుండా చేస్తున్నాం. కనీసం ఇలాంటి చక్కని క్రీడని పిల్లలకు అలవాటు చేస్తే పిల్లలలో ఆలోచనా శక్తి పెరుగుతుంది. తల్లిదండ్రులు ఆ దిశగా ఆలోచన చెయ్యాలని నా మనవి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వేసవి కాల క్రీడలలో భాగంగా పిల్లలకు మన బొబ్బిలిలో ఈ చదరంగం నేర్పించే వారు, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్కడా ఈ ఆటలు కాన రాలేదు. కనీసం ఈ కూటమి ప్రభుత్వం అయినా తిరిగి ఈ క్రీడలను ప్రోత్సహించి పిల్లలకు అలవాటు చెయ్యాలని నా విజ్ఞప్తి. మన బొబ్బిలిలోనే ఈ చదరంగం ఆటను నేర్పించే వారు ఆడే వారు ఉన్నారు. అయితే వారికి సరి అయిన ప్రోత్సాహం, ఆదరణ లేక ఈ ఆట పట్ల ఆశక్తి తగ్గి పోతుంది. ప్రభుత్వం మన నాయకులు కూడా ఎంతో ప్రాచీన మైన ఈ చదరంగం ఆటను, ఆటగాళ్లను ప్రోత్సహించ వలసిన అవసరం ఉంది. ఏదయినా ప్రయత్నం చేస్తేనే కదా ఫలితం వచ్చేది. పాఠశాలలో వారంలో కనీసం ఒక్క గంట అయినా పిల్లలకు ఈ చదరంగం ఆటను క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు నేర్పించ గలిగితే పిల్లలలో ఆలోచించే శక్తిని పెంపొందించిన వారు అవుతారు. పట్టణాలలో కొన్ని పాఠశాలలో పిల్లలకు చదరంగం నేర్పిచడం నేను గమనించాను. మన బొబ్బిలిలో కూడా ఆ ప్రయత్నం చేస్తే అటు పిల్లలకు నేర్పించడం అవుతుంది, ఇటు చదరంగం చెప్పేవారికి కాస్త ఉపాధి దొరుకుతుంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకి ఈ చదరంగం ఆటను నేర్పిస్తే వారు కూడా గుకేష్ లా మంచి పేరు మన ఊరికి, దేశానికి తెచ్చినా ఆశ్చర్యపడనక్కరలేదు అని దామోదర రావు అన్నారు.

సీతంలో ఘనంగా ఎనర్జీ కన్సర్వేషన్ డే

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎనర్జీ కన్సర్వేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా సీతం ఈఈఈ విద్యార్థులు మూడు గ్రూపులుగా ఏర్పడి ఎనర్జీ వినియోగం ఎలా తగ్గించాలి, ఎనర్జీ సోర్సెస్, ఇంధనం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, సోలార్, విండ్ , టైడల్ ఎనర్జీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి వాటిని వినియోగించడం ద్వారా ఎలా కాలుష్యం తగ్గించవచ్చు మరియు పవర్ బిల్ తగ్గించాడికి చేయవలసిన పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విబాగాదిపతి, డీన్ డా వై.నారేంద్రకుమార్ మాట్లాడుతూ ఎనర్జీ కన్సర్వేషన్ డే ప్రాముఖ్యతను పిల్లలకు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో సీతం ఎనర్జీ క్లబ్ కో ఆర్డినేటర్ టి.వెంకటేష్ , ఇఇఇ చివరి సంవత్సరానికి చెందిన తేజ,హర్ష వర్ధన్, కలింగా, వెంకట రమణ, మూడవ సంవత్సరానికి చెందిన తేజస్వి,ధనలక్ష్మి,సౌజన్య,సాయి,హారతి,సమీరా ప్రెజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డా డి.వి రామమూర్తి, ఈఈఈ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం మిల్లులను తనిఖీ చేసిన జెసి

విశాలాంధ్ర-గంట్యాడ/గజపతినగరం: పలు రైస్‌మిల్లులను జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ధాన్యం తూకం, అన్లోడింగ్‌పై ఆరా తీశారు. జాయింట్ కలెక్టర్ ముందుగా గంట్యాడ మండలంలోని శ్రీనివాస, కనకదుర్గ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. తూకంవిషయంలో ఆ మిల్లులపై వచ్చిన ఆరోపణపై ప్రశ్నించారు. అన్లోడింగ్‌పై ఆరాతీశారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుం టామని స్పష్టంచేశారు. మురపాక రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యంసేకరణను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. గజపతినగరం మండలంలో వాసవి రైస్‌మిల్లును కూడా జెసి తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించారు. ట్రక్‌షీట్లు పెండింగ్ లేకుండా చూడాలని జెసి ఆదేశించారు. ఈ పర్యటనలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ మీనాకుమారి, ఆయా మండలాల తాసిల్దారులు, డీటీలు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల బహిష్కరణ

డిసిసిబి ఛైర్మన్ చిన రామునాయుడు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించినట్లు మండల వైసిపి సీనియర్ నాయకులు జిల్లా డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఎన్నికలంటే భయపడుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు సాగునీటి సంఘం ఎన్నికలలో పోటీ చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఆదేశాలమేరకు ఎన్నికలు నిర్వహించాల్సిన అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇది ప్రజావ్యతిరేకతకు నిదర్శనమని కావున ఈ సాగునీటి సంఘం ఎన్నికలను వైసీపీ జాతీయ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బహిష్కరిస్తున్నట్టు ఆయన తెలిపారు.

గెద్దాడకు గద్దర్ పురస్కారం లభ్యం

విశాలాంధ్ర-గజపతినగరం: బహుజన కళామండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్రాంతి ఉపాధ్యాయులు. న్యాయవాది అయిన గెద్దాడ సూర్యనారాయణకు గద్దర్ జాతీయ సేవా పురస్కారం లభించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరంలో మమతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల శాసనసభ్యులు గిడ్డు సత్యనారాయణ చేతుల మీదుగా పురస్కారం ప్రదానం చేశారు గెద్దాడకు అవార్డు రావడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

టీం స్పిరిట్, మానసిక, శారీరక వికాశానికి క్రీడలు దోహదం

- ఎస్పీ వకుల్ జిందల్

- 5వ బెటాలియన్ క్రీడా పోటీల ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్/డెంకాడ: విజయనగరం 5వ బెటాలియన్ చింతలవలస ఎపిఎస్పీ పరేడ్ గ్రౌండు నందు శనివారం నిర్వహించిన 36వ వార్షిక పోలీసు స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ - 2024 ప్రారంభ వేడుకల్లో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ వార్షిక క్రీడా పోటీల్లో 5వ బెటాలియన్ వివిధ కంపెనీలకు చెందిన తొమ్మిది జట్లు స్పోర్ట్సు అండ్ గేమ్స్ మీట్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - మావోయిస్టులు, తీవ్రవాదులతో పోరాటం చేయడంలో బెటాలియన్ కు ఘనమైన చరిత్ర కలదని, వారి చట్ట వ్యతిరేక చర్యలను నియంత్రించడంలో బెటాలియన్ పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. బెటాలియన్ పోలీసులు సాధించిన కృషి ఫలితంగా నేడు మనందరం సురక్షితంగా జీవించగలుగుతున్నామన్నారు. ఈ బెటాలియన్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిలో స్ఫూర్తి ని నింపేందుకు గేమ్స్ అండ్ స్పోర్ట్సు మీట్ ను నిర్వహించు కుంటున్నామన్నారు. విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న తీవ్రమైన పని, మానసిక ఒత్తిడి, కాలాతీతంగా పనిచేయడం, సమయానికి భోజనం చేయని కారణంగా ఆరోగ్యంపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించలేక రిటైరయ్యే సమయానికి అనారోగ్యం పాలవుతున్నామన్నారు. అంతేకాక మనలో పోటీతత్వంను, ఓటమి నుండి గెలుపుకు అవసరమైన సమిష్టితత్వంను పెంచేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. బెటాలియన్ కమాండెంట్ మలికా గార్గ్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసు ఉద్యోగుల్లో విధుల నుండి కాస్తా ఉపశమనం కల్పించేందుకు సంవత్సరాంతంలో ప్రతీ బెటాలియన్, పోలీసు యూనిట్స్ స్పోర్ట్సు అండ్ గేమ్స్ మీట్ నిర్వహించుకోవడం ఒక మంచి సంప్రదాయంగా వస్తుందన్నారు. బెటాలియన్ పోలీసులు వేరు వేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుంటారని, ఈ క్రీడల కారణంగా అందరూ ఒక చోటకు చేరుకొని, సమిష్టిగా కలిసి పని చేసేందుకు తగిన స్ఫూర్తిని మనకు అందిస్తాయన్నారు. ప్రతీ ఒకరు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవడంతో పాటు, శారీరక సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొనేందుకు ఎక్సర్సైజ్ చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. నక్సలిజం తీవ్రమైన ప్రభావం చూపిన కాలంలో వారి తీవ్రవాద కార్యకలాపాలను నియంత్రించుటలో భాగంగా 31 మంది బెటాలియన్ పోలీసులు వివిధ సందర్భాల్లో తమ ప్రాణాలను కోల్పోయిన ఘనమైన చరిత్ర ఉందని, అటువంటి బెటాలియన్ లో పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని కమాండెంట్ మలికా గార్గ్ అన్నారు.36వ వార్షిక క్రీడలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్, ఇతర పోలీసు అధికారులు గాలిలోకి బెలూన్లను ఎగురవేసి, వార్షిక క్రీడలను ప్రారంభించారు. ప్రారంభం రోజున నిర్వహించిన 800 మీటర్ల వరుగు పందెం, షాట్ ఫుట్, జావెలిన్ త్రో, బాస్కెట్ బాల్, క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసు సిబ్బంది, జట్లకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్ అభినందించి, విజేతలు గా మెడల్స్, జ్ఞాపికలను, సర్టిఫికేట్స్ ను ప్రదానం చేసారు. అంతకు ముందు బెటాలియన్ పరేడ్ గ్రౌండ్లో రిన్నోవేట్ చేసిన డయాస్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో అడిషనల్ కమాండెంట్ లక్ష్మీ నారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ బాపూజీరావు, రమణమూర్తి, శ్రీనివాస్, గోపాలకృష్ణ, రిజర్వ ఇన్స్పెక్టర్లు జి.రవీంద్ర, ఎం.శ్రీనివాసరావు, దానయ్య, నూకరాజు, దామోదర్, కే.కే.ఎం.రాజు, కేశవరావు, చంద్ర మోహన్, ఎ.శ్రీనివాసరావు, సుధాకర్ బాబు, చంద్రశేఖర్, సమర్పణరావు, ఎన్.గణేష్, ఎఓ శోభారాణి, పలువురు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు స్త్రీనిధి రుణాలను వినియోగించుకోవాలి

రాష్ట్ర సెర్ఫ్, ఎంఎస్ఎంఇ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయనగరం : మహిళలు స్త్రీనిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ప్రతీ మహిళ లక్షాధికారి కావాలని, పరిశ్రమలు స్థాపించుకోవాలని సూచించారు. శనివారం స్త్రీనిధి 18వ జనరల్ బాడీ సమావేశంను జూమ్‌లో నిర్వహించారు. ఈసమావేశంలో సెర్ఫ్‌సిఇవో వీరపాండ్యన్, స్త్రీనిధి మేనేజింగ్ డైరక్టర్ జివిబిడి. హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీనిధి బ్యాంకుల కంటే ధీటుగా పనిచేయాలని తెలిపారు. రుణాలతో పెద్ద ఎత్తున వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రాబోయేరోజుల్లో రుణాలను ఎక్కువగా తీసుకుని వినియోగించుకోవాలని సూచించారు. వీటితోపాటు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన విజన్-2047లో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. ఈసమావేశంలో విజయనగరం జిల్లానుంచి డిఆర్‌డిఎ పిడి ఎ. కళ్యాణచక్రవర్తి, స్త్రీనిధి ఎజిఎం ఎ. ఉమా మహేశ్వరరావు, డిపిఎం బి.బంగారమ్మ, స్త్రీనిధి మేనేజర్లు, అన్ని మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

సన్ స్కూల్ విద్యార్ధిని ప్రతిభ

విశాలాంధ్ర-రాజాం: రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన 'మన సంస్కృతి' సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలుగు ప్రతిభా పరీక్ష లో రాజాం సనస్కూల్ కు చెందిన విద్యార్థిని సింహాద్రి సాయి శ్రీ చరిష్మ 94 మార్కులతో తృతీయ స్థానం దక్కించుకుంది. పదవ తరగతి చదువుతోంది. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని స్కూల్ ప్రిన్సిపాల్ భారతి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

విశాలాంధ్ర ▸ విజయనగరం
పేజి : 2
ఆదివారం 15, డిసెంబర్ 2024

విలువలతో కూడిన విద్యను అందించండి : బూరాడ శివకృష్ణ

విశాలాంధ్ర-రాజాం: ప్రతీ విద్యా సంస్థ ఖచ్చితంగా విద్యార్థులకు చదువుతో పాటుగా విలువలు నేర్పించితీరాలి. నేటి తరంలో అధికశాతం పిల్లలకు బాల్యంలో విలువలు నేర్పించకపోవడం వలన అత్యంత ప్రమాదకరమైన ఆలోచనలతో చెడు వ్యసనాలతో దారుణాలకు పాల్పడుతున్నారు, విద్యార్థి దశలో కనుక విలువలు నేర్పించకపోతే భవిష్యత్తు మరింత ప్రమాదకరంగా మారుతుంది. విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానం నేర్పించడం మాత్రమే కాదు. విలువలతో కూడినది నిజమైన విద్య. అలాంటి విద్య సమాజానికి శ్రేయస్కరం కాబట్టి ప్రతీ విద్యా సంస్థలో ఉపాధ్యాయులు ప్రతిరోజు కొద్ది సమయం కేటాయించి మంచి మాటలు చెబుతూ విలువలతో నిండిన విద్యను అందించాల్సిన అవసరం చాలా ఉందని మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ ఆకాంక్షించారు.

వైసీపీ నాయకుల మాటలు విడ్డూరం

జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి

విశాలాంధ్ర-చీపురుపల్లి : జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు మాటలు విడ్డూరంగా ఉన్నాయని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి నాయకులు ప్రభుత్వము రైతుల ధాన్యం కొనలేదని అనడం ఆశాస్పదంగా ఉందన్నారు. రైతుల ధాన్యం కొనలేదని రైతు పక్షాన నిలబడతామని పగల్బాలు పలికిన వైసీపీ నాయకులు మాటలు వింటుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతుల భూమి హక్కులను కాపాడాలని ఉద్దేశంతో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, మ్యుటేషన్ లేనివి. కబ్జాలు గురైనటువంటి భూములన్నిటిని ఈ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా రైతులకు న్యాయం చేసే దిశలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని నియోజకవర్గంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం కొనుగోలు జరిగిందని ఈ జిల్లాలో లక్ష మూడు వేల మెట్రిక్ టన్నులను ప్రభుత్వం సేకరించి 230 కోట్లు రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని విష్ణుగిరి తెలిపారు. ఓటమి ప్రభుత్వములో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. పార్టీ మనుగడ కాపాడుకోవడం కోసం వైయస్సార్సీపి నాయకులు లేనిపోని నిందలను ఈ కూటమి ప్రభుత్వం మీద వేయడం సరికాదని నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలని, ప్రభుత్వం వచ్చి నా ఆరు నెలల్లోనే సంక్షేమం అభివృద్ధిని చూపించామని విసి నిగిరి అన్నారు. ఈ సందర్భం లో జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ ఉమ్మడి విజయనగరం జిల్లా కో-ఆర్డినేటర్ కోట్ల కృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరిగిందని 2014 లో వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఆదరణ-1 మరియు ఆదరణ-2 పథకాలను ప్రవేశపెట్టి రైతులకి పనిముట్లను అందించడం జరిగింది కానీ 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం దాన్ని రద్దు చేయడం జరిగిందని రైతులుకి అన్యాయాన్ని కలిగించిందని పావలా వడ్డీ రుణాన్ని కూడా అందించడం లేదని ధరల స్థిరకరణ నిధిని కూడా ప్రవేశ పెట్టలేదని, తోటపల్లిని మధ్యలోనే వదిలేసి పంట పొలాలకు సకాలంలో నీరు రాకపోవడం వల్ల రైతులు అవస్థ పడ్డారని, కూటమి ప్రభుత్వం చాలా లక్ష్యాలను పెట్టుకొని రైతులకు న్యాయం చేసే దిశలో పరిపాలన చేస్తుందని సంక్షేమ అభివృద్ధి వైపు బాటలు వేస్తుందని వైసీపీ నాయకుల దుష్ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని మీడియా ముఖంగా మాట్లాడారు.

సాగునీటి యాజమాన్య సంఘాలు టీడీపీ కి ఏకగ్రీవం

విశాలాంధ్ర-వంగర : మండలంలో మొత్తం సాగు నీటి సంఘాలు అన్నియు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నాడు జరిగిన సాగు నీటి సంఘాల ఎన్నికల్లో వైసీపీ పార్టీ సాను భూతి పరులు పూర్తిగా ఎన్నికలకు దూరం కావటంతో ,ఇక్కడ ఈమండలంనకు సంబందించిన మొత్తం 8 సాగునీటి మేజర్,మీడియం,మైనర్ సంఘాలు టీడీపీ పార్టీకి ఏక గ్రీవంగానే దక్కాయి.టీడీపీ సానుభూతి పరులు సింగిల్ నామినేషన్ లు వేశారు. పూర్తిగాప్రతిపక్ష వైసీపీ కానీ, ఏ ఒక్కరూ నామినేషన్ లు దాఖలు చేయక పోవటం తో అధికార పార్టీ నీటి సంఘాలు అన్నిఏక గ్రీవంగా కౌవసమయ్యాయి. వైసీపీ అధిష్ఠానం పోటీ కి దూరంగా ఉండాలన్న ఆదేశం వల్ల ఈ సాగు నీటి సంఘాలు ఎన్నికలకు దూరంగా ఉండటం,కనీసం ఏ ఒక్క నీటి సంఘాని కైననూ నామినేషన్ దాఖలు చేయక పోవటం తో,అధికార టీడీపీ పార్టీ వారే సింగిల్ నామినేషన్ లు దాఖలు చేసి మొత్తం సాగునీటి సంఘాలు అన్నియు అధికార కూటమి సానుభూతి పరులే అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తల గాం మేజర్ నీటి సంఘ అధ్యక్షునిగా మాజీ సర్పంచ్ పైల శ్రీనివాస మూర్తి,ఇరువాడ నీటి సంఘ అధ్యక్షునిగా చౌదరి రాధాకృష్ణ, ఉపాధ్యక్షునిగా చౌదరి శ్రీవాసరావు ఎన్నికయ్యామడ్డువలస జలాశయ పథకం మీడియం నీటి సంఘం అధ్యక్షుడుగా అరసాడగ్రామానికి చెందిన టి.లక్షున్నాయుడు, కొండ చాకరాపల్లి నీటి సంఘఅధ్యక్షుని కొత్త వలస గ్రామానికి చెందిన వండా న సత్యంనాయుడు తోటపల్లి కుడి కాల్వకు సంబంధించి రాజులగుమ్మడమేజర్ నీటి సంఘఅ ధ్యక్షునిగా ఆలుబిల్లి కిషోర్ ను ఏకగ్రీవంగా ఎన్నిక కాగా అరసాడ మైనర్ ఇరిగేషన్ సంఘఅధ్యక్షునిగా బొంతల దుర్గారావు, శివ్వాం నీటి సంఘ అధ్యక్షునిగా బొక్కెల అప్పల నాయుడు, కింజంగి నీటి సంఘ అధ్యక్షునిగా వేమిరెడ్డి కైలాస నాయుడులు ఈ ఎన్నికలలో ఏకగ్రీ వంగా ఎన్నికకాబడ్డారు. దీంతో అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి అధికార టీడీపీ పార్టీ సాను భూతి పరులు అధ్యక్షుని కోసం ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేసి ఏకగ్రీవమయ్యారు.ఎన్ని కైన అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులచే ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

గ్రంథాలయ సేవాసంఘం వార్షిక ప్రణాళిక విడుదల

విశాలాంధ్ర -విజయనగరం రూరల్ : జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వార్షిక ప్రణాళికను శనివారం జిల్లా కార్యాలయంలో సంఘ నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి విడుదల చేసారు. ముందుగా గ్రంథాలయ ఉద్యమ నాయకులు జయంతి రామలక్ష్మణ మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, అధ్యక్షులు కె. ఎర్నాయుడులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రధానంగా నూతన గ్రంథాలయాల స్థాపన, ఇంటింటి గ్రంథాలయాలు, పుస్తకహుండీ, పుస్తక వితరణ లాంటి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నట్లు తెలిపారు. వీటితో బాటు గ్రంథాలయ ఉద్యమకారులు, స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్తల స్ఫూర్తిని చాటేందుకు వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కూడా నిర్వహించేలా వార్షిక ప్రణాళిక తయారు చేసామనన్నారు. సంఘం కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు స్వచ్ఛంద సంస్థలను కలుపుకుని వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాలుగేస్సులరాజు, ఉపాధ్యక్షులు కె.దయానంద్, ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, సాహితీ వేత్తలు డాక్టర్ జక్కు రామకృష్ణ, జి.ఎస్.చలం, విజయెస్వరరావు, బి.సూర్యలక్ష్మి, కంది మూర్తి, సుభద్రాదేవి, తదితరులు పాల్గొన్నారు.

పేరిపి నీటి సంఘం అధ్యక్షుడిగా యలకల

విశాలాంధ్ర -చీపురుపల్లి: మండలంలోని పేరిపి నీటి సంఘం అధ్యక్షుడిగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు రిటైర్డ్ ఆడిటర్, ఎలకల అప్పారావు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పేరుపి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల ఈవోపీఆర్డి ఇప్పలవలస సురేష్ ఆధ్వర్యంలో నీటిసంఘ అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పేరుకు నీటి సంఘమునకు సంబంధించిన అన్ని డైరెక్టర్లు ఏకగ్రీవం అయ్యాయి. నీటిసంఘం అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎలకల అప్పారావు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఈవోఆర్డి చెప్పల వలస సురేష్ తెలిపారు. ఎలకల అప్పారావు నాయుడు 1982 నుండి తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు అందించారు. తన సతీమణి ఎలకల శాంతమ్మ గ్రామ సర్పంచ్ గా సేవలు అందించారు. గతంలో కూడా అప్పారావు నాయుడు నీటి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడైన అప్పారావు నాయుడుకు పదం వరించడంపట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాపాడ తేజేశ్వరరావు. కో రాడ కోటి ఎలకల అప్పలనాయుడు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటిసంఘ అధ్యక్షునిగా. బోను. అప్పలనాయుడు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో శనివారం జరిగిన నీటిసం ఘాల ఎన్నికల్లో తెర్లాం గ్రామానికి నీటిసంఘం అధ్యక్షు నిగా. బోను. అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు. నర్సుపల్లి ఈశ్వర రావు తాసిల్దార్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహిం చమన్నారు పెళ్లాం గ్రామం నుంచి ఇరువురి ని ఎన్నుకోవడం జరిగిందన్నారు అలాగే 33 పంచాయతీల్లో వారి వారి గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. అంత లెక్క కూడా ప్రశాంత్ వాతావరణంలో ఎన్నికలు జరిపించి సభ్యులని ఎన్నుకోవడం జరిగిందని తాసిల్దార్ విలేకరులతో తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని శనివారం జరిగిన సాగు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మండలంలో 26 నీటి సంఘాలకు గాను 20 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి.వీరికి ఎన్నికల అధికారులు ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందించారు. డబ్బిరాజుపేట గ్రామానికి చెందిన కనుమల చెరువు నీటి సంఘానికి ఎన్నిక నిర్వహించాల్సి వచ్చిందని ఎన్నికల అధికారి అనిల్ కుమార్ తెలిపారు.ఐదు సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయన్నారు.ఏది ఏమైనా ఈ సాగు నీటి సంఘాలు ఎన్నికలులో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులు,పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ప్రశాంతంగా జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు మండలంలోని 18 పోలింగ్ స్టేషన్లో సాగునీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని ఎన్నికల అధికారి జలయాజమాన్యం జూనియర్ ఇంజనీర్ కాంద్రేగుల హనుమంతరావు తెలిపారు. శనివారం విలేకరులత మాట్లాడుతూ వీరభద్ర పేట, కొట్యాడ, తదితర గ్రామపంచాయతీ పరిధిలో గల కొంతమంది కావాలని ఎన్నికలకు అవాంతరం కల్పించి నిలుపుదల చేయడం కోసం ప్రయత్నాలు చేశారని అయినప్పటికీ ఎన్నికల ప్రశాంతంగానే నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.. కొట్యాడలో దొంగ ఎన్నికలు నిర్వహించారని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొట్యాడ మహేష్ ఆరోపించారు ఏది ఏమైనాప్పటికీ ఎన్నికలు చెల్లవని ఆయన అభ్యంతరం వ్యక్తపరిచారు.

ఎన్నికను పరిశీలించిన జెసి

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదేశాలకు అనుగుణంగా, ఎన్నికల ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా పూర్తిచేసేందుకు జెసి ఇంతకు ముందే పలు సూచనలు జారీ చేశారు. అంతే కాక ఆయన స్వయంగా విజయ నగరం మండలంలోని ద్వారపూడి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. తాసిల్దార్ కూర్మనాథరావు, ఇరిగేషన్ అధికారులు అక్కడి పరిస్థితి గురించి జెసికి వివరించారు. అదేవిధంగా సాగునీటి సంఘాల ఎన్నికల జిల్లా నోడల్ అధికారి, ఇరిగేషన్ ఈఈ ఎం.వెంకటరమణ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత గెలుపొందిన సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

వావిలపాడులో ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామంలోని కృష్ణరాజు చెరువు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం నిర్వహించిన ఈ ఎన్నికను గ్రామానికి చెందిన పెద్దలు ఆయకట్టు రైతుల సమక్షంలో ఆరు సెగ్మెంట్లకు సంబంధించి సభ్యులను నిర్ణయించి వారిలో అధ్యక్షులుగా బండారు నాగమణి, ఉపాధ్యక్షులుగా నవుడు దేముడు బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా బొడ్డు వెంకటరావు, సింగంపల్లి బుచ్చిబాబు,బీల రామస్వామి, చల్ల లక్ష్మి లను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల అధికారులు ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందించారు.ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ పెద్దలకు అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు గుంటపల్లి దేముడు నాయుడు, గోగాడ జగన్నాథం నాయుడు, బీల సతీష్, బాదిరెడ్డి శంకర్రావు, గండి గోవింద, బూడి వెంకటరావు, వేచలపు ముత్యాలనాయుడు, బోను శ్రీను, పాలసంఘం అధ్యక్షులు గండి నారి బాబు,ఆయకట్టు రైతులు బోను కన్నయ్య, గుంటపల్లి గోవిందా, బండారు కృష్ణ, చల్ల కృష్ణ, చీపురుపల్లి వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘ ఎన్నికల్లో డైరెక్టర్ గా తాళ్లపూడి

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మండల రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలలో జనసేన పార్టీ నాయకులు తాళ్లపూడి సావిత్రి త్రివేది డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు మునకాల జగన్నాథరావు (జగన్) తాళ్లపూడి అప్పలనాయుడు తాళ్లపూడి ఈశ్వరరావు మండల లక్ష్మీనాయుడు కర్రి శీను మామిడి దుర్గాప్రసాద్ బోడ దాసరి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

18 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో శనివారం జరిగిన 18 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు మండల ఇరిగేషన్ ఇంజనీర్ మరియు ఎన్నికల అధికారి నల్ల. హరిబాబు తెలిపారు. మండలంలో తెర్లాంలో నీటి సంఘం అధ్యక్షులుగా బోన్ అప్పలనాయుడు, ఉపాధ్యక్షులుగా నర్సిపల్లి ఈశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తాసిల్దార్ జి హేమంత్‌కుమార్ ఎన్నికల ధ్రువ పత్రాలు అందజేశారు. కుసుమూరులో ఎన్నికల అధికారి ఎన్ హరిబాబు రెడ్డి రాము, సిరికి. సింహాచలం, టీ.తవిటినాయుడు, తెంటు. అప్పల నాయుడు,కు ఎన్నికల ధ్రువపత్రాలు అందజేశారు. నందబలగలో పెద్దిరెడ్డి రామినాయుడు, గంట. అప్పలనాయుడు, అరసబలగలో లింకపల్లి. వెంకట్రావు, చీకటి అప్పలనాయుడు, నందిగామలో ఆరినపల్లి. ఈశ్వరరావు, దత్తి నారాయణ ఎన్నికైనట్లు ఎంపీడీవో ఆర్.రాంబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ వెంకట్‌నాయుడు, మాజీ ఎంపీపీ ఎన్ వెంకటేశ్వరరావు,కుసుమూరు లో సర్పంచ్ తెంటు. సత్యమ నాయుడు, ఎన్నికల సిబ్బంది, స్థానిక ఎస్సై జి సాగర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యక్షులుగా నడుపూరు సత్యం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. పెదకాద గ్రామం లో ఎన్నిక వాయిదా వేయడం జరిగింది ఈ కార్యక్రమం లో టిడిపి , నాయకులు గాడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా జరిగిన నీటి సంఘాలు ఎన్నికలు

గర్భాం సంఘం ఎన్నిక వాయిదా పడిన పరిస్థితి

విశాలాంధ్ర -మెరకముడిదాం : మెరకముడిదాం మండలంలో శనివారం నాడు జరిగిన సాగునీటి సంఘాలు ఎన్నికల్లో అధికార పార్టీ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. 15 సంఘాలుకు గాను గర్భాం గొడ్డు తామర సంఘానికి వాయిదా పడగా, మిగతా సంఘాలుకు ఎన్నికలు జరిగాయి. వెయ్యి ఆరు ఎకరాలుకు గాను 361 ఓటర్లు ఓటు హక్కును రైతులు వినియోగించుకోవాల్సి వుంది. దీనిలో మహిళలు 61 మంది రైతులు కాగా, పురుషులు 300 మందిగా వున్నారు. బైరీపురం పంచాయతీలో కెంగువ సీతమ్మను ఏకగ్రీవంగా నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉత్తరావల్లి పంచాయతీలో రెండు చొప్పున ఇరుపార్టీలు మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. కొర్లంలో ఈ ఎన్నికలు ఎన్నికలు అధికారి లక్ష్మీ కాంతం, శివబాబు ఆధ్వర్యంలో జరిగాయి. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఏది ఏమైనా అధికార పార్టీ మద్దతుదారులు నీటిసంఘాలును కైవసం చేసుకోవటం మండలంలో విశేషం అని చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో టీడీపీ నేతలు తాడ్డి చంద్రశేఖర్, శ్రీధర్, కె మోలాల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలోని సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ఇన్చార్జి తహసీల్దార్ వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఇంగిలాపల్లి లో సాగు నీటిసంఘం అధ్యక్షునిగా ఎన్ఎస్ఎన్వి కే సన్యాసిరావు,

గుర్ల మండలలో సాగునీటి ఎన్నికలు ప్రశాంతం

వల్లాపురంలో సాగునీటి ఎన్నికల్లో గందరగోళం

మిగతా పది చోట్ల ప్రశాంతంగా ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-గుర్ల: మండల స్థాయిలో సాగునీటి ఎన్నికలలో ప్రశాంతంగా ముగిశాయి మండలంలో వల్లపురం గ్రామంలో జరిగిన ఎన్నికల మినహ మిగతా అన్నిచోట్ల ప్రశాంతంగా జరిగాయి. వల్లపురం గ్రామంలో ప్రశాంతంగా ఇరువర్గాలునామినేషన్ వేసిన తర్వాత ప్రతిపాదించిన వారి యొక్క పేర్లను నమో చేయాలని రెండు సెట్లు వద్ద గందరగోళం ఏర్పడింది దీంతో ఇరు వర్గాల మధ్య ప్రతిపాదించిన వారి పేర్లు మూడు సెట్లలో లేదని ఒక వర్గం పట్టు పడడంతో ఏవాదం ముదిరింది అక్కడ 210 మంది రైతులకు ఓటు హక్కు ఉంది దీంతో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అక్కడినుంచి వెంటనే వెళ్ళిపోయారు దీంతో గంటపాటు సంప్రదింపులు జరిపిన తాము వచ్చేది లేదని చెప్పడంతో ఓటింగ్ ప్రారంభించమని వైసిపి నాయకులు పట్టు పడడంతో ఓటింగ్ చేయవలసి వచ్చింది అక్కడ పిఓగా పనిచేస్తున్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఆరుద్ర ఎంత నచ్చచెప్పిన ఇరు వర్గాలు కొలిక్కి రాలేదు. దీంతో మండల తాసిల్దారు ఆదిలక్ష్మి,ఎస్సై నారాయణరావు అక్కడకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు అదేవిధంగా తిరస్కరించిన రెండు సెటల సంబంధించి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మిగతా నాలుగు చోట్ల కూడా వైసీపీ మద్దతు ధరలు గెలుచుకున్నారు దీంతో వారికి పత్రాలను అందజేశారు ఈ విషయంలో రాజకీయ జోక్యం మొదలవడంతో ఒకవైపు అధికారులు పూర్తిగా నలిగిపోయారు ఏది ఏమైనా చివరకు ఎన్నిక జరిపించి పత్రాలను అందజేశారు ఎస్సై నారాయణరావు ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకున్నారు చోడవరంలో కూడా కొంత అలజడి రేగింది అధికారులు అక్కడ కూడా సొద్దుమణిగించారు. గడిగడ్డ,గుర్ల,చింతలపేట గూడెం,పాలవలస కెల్ల నడుపూరు, జమ్ము, తదితర చోట్ల ప్రశాంతంగా ఏకగ్రీవంగాఎన్నికలు నిర్వహించారు అన్నిచోట్ల కూడా తాసిల్దార్ ఆదిలక్ష్మి, ఎస్సై నారాయణరావు అన్నిచోట్ల పర్యవేక్షించారు పది చోట్ల తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు చైర్మన్,ఉపచైర్మన్ ఎన్నుకున్నారు అదేవిధంగా రెండుచోట్ల వైసిపి సానుభూతిపరులు విజయం సాధించారు ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు మాతృమూర్తి బోజంకి ముత్యాలమ్మ స్వర్గస్తులైనందున శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమములో డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు లక్కవరపుకోట మండల పరిషత్ అధ్యక్షులు గేదెల శ్రీనివాసరావు, వేపాడ మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం (జగ్గిబాబు), మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరిజోగి వెంకటరావు, ఎంపీటీసీలు టీ.వి.రమణ,రాయవరపు రాజీవ్, మేంగో రిసార్ట్ అధినేత శీలం లక్ష్మణరావు, వైసీపీ నాయకులు వంటాకు శ్రీను, నౌడు శ్రీను,దొగ్గ భాస్కర్,బూసర్ల సింహాచలం నాయుడు,కోలా సతీష్, మెలిపాక రమణ, బోజంకి లక్ష్మణరావు, బోజంకి నారాయణమూర్తి, ఆదపురెడ్డి ముత్యాలు నాయుడు, వంటాకు భాస్కర్,చిరికి వెంకటరమణ, ఎన్ కె ఆర్ పురం సర్పంచ్ గొటివాడ దేవి,ఉప సర్పంచ్ కండిపల్లి పెద నాయుడు, శీరంరెడ్డి జగ్గునాయుడు,తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికల పరిశీలించిన ఎంపీడీవో రామకృష్ణ

విశాలాంధ్ర-బాడంగి: మండలంలో ఆదివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగయని. ఎంపీడీవో రామకృష్ణ అన్నారు.ముగడ , భీమవరం ,గొల్లాది, తదితర గ్రామాల్లో జరిగిన ఈ ఎన్నికలను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశాలనుసరించి ఈరోజు నిర్వహిస్తున్నటువంటి వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో సిబ్బంది ఎక్కడ ఇబ్బంది లేకుండా ఎవరికైతే ఎలక్షన్ డ్యూటీ ఎసైన్ చేసామో వాళ్ళందరూ కూడా హాజరవడం జరిగిందని అన్నారు.మండలంలో ఎక్కడ ఎలాంటి సిబ్బంది కొరత లేకుండా చూడడం జరిగింది .అలాగే పిఏఎస్ పాల్తేరు వన్ సంబంధించినటువంటి ఎలక్షన్ పోలింగ్ స్టేషన్ను పరిశీలించడం జరిగింది. అలాగే పూరు చెరువు సంబంధించినటువంటి పోలీస్ స్టేషన్ కూడా పరిశీలించడం జరిగింది. పోలింగ్ మొత్తం ప్రశాంతంగా ఆల్మోస్ట్ అన్ని పోలింగ్ సెంటర్లో కూడా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల గురించి జరిగింది. ఎక్కడ ఎలాంటి ఇప్పటివరకు ఇబ్బందికరమైన పరిస్థితులు లేవు , మండల మొత్తం అన్నిచోట్ల కూడా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగయని ఆయన తెలిపారు.

అధిక లోడ్లతో వెళుతున్న లారీలపై

సిఐ సతీష్ కుమార్ కొరడా..

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో గ్రోత్ సెంటర్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేయగా పరిమితికి మించి లోడ్ చేసుకుని, విశాఖపట్నం నుండి బొబ్బిలివైపు వస్తున్న 2 సిలికా మాంగనీసు లారీలను స్వాధీనపరచుకొని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారికి పంపించగా 2 లారీలకు ఒక్కొక్కలారికి 30 వేల రూపాయలు చొప్పున 60 వేల రూపాయలు చొప్పున అపరాధ రుసుము విధించినట్లు విలేకరులు తెలిపారు. రాయగడ వైపు నుండి విశాఖపట్నం వెళుతున్న ఇసుక లారీను అదుపులోకి తీసుకొని విజయనగరం వారికి పంపించగా, సదరు లారీకి 54 వేల రూపాయలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. పట్టణ సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ లారీల యజమానులు ట్రాఫిక్ నిబంధన పాటించాలని అధిక లోడ్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.